క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న డ్రైవర్లు, సిబ్బంది

సత్తుపల్లి(పెనుబల్లి): వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎంవీఐ రాజశేఖర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ముత్తగూడెం ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కల్పించి.. ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థి ప్రతిభ

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెరుగు జయవంత్ సీఎం కప్‌లో భాగంగా ఉషుసాండ క్రీడా పోటీలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో విజయం సాధించాడు. దీంతో విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, సిబ్బంది అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పాఠశాల, కళాశాలల్లో బోధనకు.. ఉపాధ్యాయులు, అధ్యాపకులనుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కేజీబీవీ సూపరింటెండెంట్ కె.సరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్, గణితం, బయోలాజికల్ సైన్స్, కెమిస్ట్రీ సబ్జక్ట్‌లకు సంబంధించిన అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈనెల 4వ తేదీ సాయంత్రం 5గంటల లోపు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు తమని సంప్రదించాలన్నారు.

ఉపవాస ప్రత్యేక ప్రార్థనలు

కారేపల్లి: మండలంలోని మాధారం గ్రామంలోని యేసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో శుక్రవారం ఉపవాస ప్రార్థన కూడికను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ముఖ్య ప్రసంగీకులు జాషువా, ప్రేమ్‌సాగర్, పాల్ రాజు హాజరై బైబుల్ వ్యాఖ్యలను సంఘస్తులకు బోధించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తన్నీరు పురుషోత్తం చౌదరి, కుసుమ, మధుసూదన్‌రావు, వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీనివాసరావు, కరుణ, కార్తీక్, సుప్రియ పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు, సామగ్రి వితరణ

సత్తుపల్లిటౌన్: మండలం కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గొర్లమారి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 10 వేలు విలువ చేసే పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం కోసం వంట గ్యాస్ స్టవ్, సిలిండర్లు వితరణగా అందజేశారు. సీనియర్ నాయకుడు చల్లగుల్ల నరసింహారావు తో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

వైరారూరల్: మండలంలోని గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పర్పుల్ డీఎస్‌పీ సొసైటీ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు సహకారంతో రూ.8వేలు విలువ చేసే టై, బెల్టులను పంపిణీ చేశారు. కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరరావు, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, సొసైటీ బాధ్యులు చౌడవరపు బద్రీనాథ్, కవిత రాణి, భాస్కర్ పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

ఏన్కూరు: నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో గ్రామాల్లో లో ఓల్టేజ్ సమస్య తీరుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఉమాకంత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని భద్రుతండ, రాజులపాలెం, ఒంటిగుడిసె, మూన్యతండ, రామతండ గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి మాట్లాడారు. వేసవికాలంలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా అదనపు ట్రాన్సుఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంక 15 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను మండలంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఎస్‌ఎల్‌ఐ గోపాల్‌రావు, జెఎల్‌ఎం శ్రీను వరప్రసాద్ పాల్గొన్నారు.

పంపు ఆపరేటర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

తల్లాడ: తల్లాడ మండల పంపు ఆపరేటర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బానోత్ నరేష్, ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి భవాని, ఉపాధ్యక్షుడిగా టి.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మాగంటి లాజరు, సహాయ కార్యదర్శిగా కె.చిట్టయ్య, ఆర్గనైజర్‌గా ఎన్.ప్రసన్నకుమార్‌లను ఎన్నుకున్నారు. అనంతరం పంపు ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ చంద్రమౌళికి వినతిపత్రం అందించారు.

కల్లూరుకు మున్సిపాలిటీ యోగం!

- హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి
- ఆశగా ఎదురుచూస్తున్న పంచాయతీ ప్రజలు
- అమలైతే అభివృద్ధి ఫలాలు

మున్సిపాలిటీపై ప్రజాభిప్రాయ సేకరణ



గ్రామ సభకు హాజరైన ప్రజలు

కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మారేందుకు పంచాయతీలో అధికారులు గ్రామసభ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. శుక్రవారం ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభకు అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. 98శాతం మంది మున్సిపాలిటీ ఐతే కల్లూరు పంచాయతీ అభివృద్ధి చెందుతుందని పేర్కొనగా, కేవలం ముగ్గురు మాత్రం ట్యాక్స్‌లు పెరుగుతాయి వద్దని స్పష్టం చేశారు. దీంతో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రకారం మున్సిపాలిటీకే సిఫారెస్ చేయనున్నట్లు ప్రకటించారు.

కల్లూరు: కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ త్వరలోనే మున్సిపాలిటీగా రూపాంతరం చెందనుంది. ఇటీవల కల్లూరులో నిర్వహించిన సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దీంతో పంచాయతీ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.



కల్లూరు పంచాయతీ వ్యూ



కల్లూరు పంచాయతీ కార్యాలయం

– కల్లూరు మేజర్ పంచాయతీ పూర్వం 12 గ్రామాలతో కలిసి ఉండేది. పరిపాలన సౌలభ్యం కోసం గత ప్రభుత్వం 2018 ఆగస్టులో కప్పలబంధం, పుల్లయ్యబంజర్, కిష్టయ్యబంజర్, హనుమాతండా, తూర్పులోకవరం, పడమర లోకవరం గ్రామాలను విడదీసి వాటిని పంచాయతీలుగా మార్చింది. ప్రస్తుతం కల్లూరు పంచాయతీలో కల్లూరు, జీడీబీపల్లి, ఖాన్‌ఖాన్‌పేట, శ్రీరామ్‌పురం గ్రామాల్లో 15,250 మంది జనాభా ఉండగా.. 12,755 మంది ఓటర్లు ఉన్నారు.

పూర్వపు గ్రామాలు కలిస్తేనే ..

మున్సిపాలిటీ చట్టం, నిబంధనల ప్రకారం కనీసం మున్సిపాలిటీగా ఉండాలంటే 20వేల జనాభా కలిగి ఉండాలి. ప్రస్తుతం ఉన్న పంచాయతీకి.. పూర్వపు గ్రామాలు కలిపితే 23,484 మంది జనాభా ఉంటారు. స్వయం ప్రతిపత్తిని కలిగి ఉన్న పంచాయతీల పరిధిలో ఉన్న ప్రజల అభిప్రాయ సేకరణతో కలిపే అవకాశం ఉంది. దీంతో కల్లూరు మున్సిపాలిటీగా అవతరించే అవకాశం ఉంటుంది.

ఎమ్మెల్యే, ప్రజల వినతుల మేరకు..

కల్లూరులో ఇటీవల ఇందిరమ్మ మోడల్ గృహాల శంకుస్థాపన నిమిత్తం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, ప్రజల వినతుల మేరకు కల్లూరును నెల రోజుల్లో మున్సిపాలిటీగా మారుస్తానని మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ ఇచ్చారు. సమావేశంలో పట్టణ ప్రజలను బహిరంగంగా అడిగి తెలుసుకున్నారు. జనవరి 4న జరిగే మంత్రివర్గ సమావేశంలో కల్లూరును మున్సిపాలిటీగా ప్రకటించే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

పూర్వపు గ్రామాలు కలిస్తే..



కల్లూరు మేజర్ పంచాయతీ జనాభా ప్రస్తుతం 15,250 ఉంది. మున్సిపాలిటీ కావాలంటే కనీసం 20 వేల జనాభా ఉండాల్సి ఉంది. పూర్వపు గ్రామాలు కల్లూరు పంచాయతీలో మళ్లీ విలీనం అయితే 23వేలకు పైగా జనాభాతో మున్సిపాలిటీ ఏర్పడే అవకాశం ఉంది.

– నందిశెట్టి నాగేశ్వరరావు, పంచాయతీ ఈఓ, కల్లూరు

మున్సిపాలిటీతోనే అభివృద్ధి ఫలాలు..



కల్లూరు మున్సిపాలిటీగా మారితే ప్రభుత్వ పరంగా ఎక్కువ శాతం నిధులు మంజూరు అవుతాయి. ఆ నిధులతో కల్లూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది. మున్సిపాలిటీకి హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– పెద్దబోయిన శ్రీనివాసరావు, కల్లూరు

విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలి



వైరా: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



బోనకల్: బహుమతులు అందిస్తున్న తహసీల్దార్ చందర్, ఎంఈఓ పుల్లయ్య



వేంసూరు: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

వైరా: విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించినప్పుడే పోటీ పరీక్షల్లో నెగ్గగలుగుతారని ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గెజిటెడ్ హెచ్‌ఎం మాధవరావు అన్నారు. శుక్రవారం వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఒలంపియాడ్, ఇంగ్లీష్ కాంపిటేషన్ లను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

కల్లూరు: మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులందరిలోని ప్రతిభను వెలికి తీయాలని ఎంఈఓ ప్రతిపాటి నివేదిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్ల భాష ప్రతిభ పాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కేజో స్వాతి ప్రథమ బహుమతి, చిన్నకోరుకొండి ఉన్నత పాఠశాలకు చెందిన త్రిష ద్వితీయ స్థానం, కల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన అభిలాష్ తృతీయ స్థానం సాధించారు. వ్యాసరచన పోటీల్లో కల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.శివనందిని ప్రథమ, కేజే సాత్విక ద్వితీయ బహుమతి, కె.అభిలాష్ తృతీయ బహుమతిని సాధించారు. వారికి ఎంఈఓ బహుమతులు అందించారు.

కందుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

వేంసూరు: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ సీహెచ్ వెంకటేశ్వరరావు బహుమతులు అందించారు. పుల్లారావు, చింతా మురళి, మోహన్, రమేష్, మన్మదరావు శిరీష, పాల్గొన్నారు.

బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో..

బోనకల్: బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో 8,9వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల బాషా పరిజ్ఞాన పోటీ పరీక్షను శుక్రవారం నిర్వహించగా.. పదో తరగతి విద్యార్థులు కూడా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహసీల్దార్ పున్నం చందర్, ఎంఈఓ పుల్లయ్య బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శారధ, ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం కన్వీనర్ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వైరా: కరీంనగర్‌లో గంగోత్రి ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో వైరా శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన బి.మహేశ్వరి, యం.మీనాక్షి బంగారు పతకాలు సాధించారని, సీహెచ్ కౌశిక్, కె.జశ్వంత్, యం.ఆరాధ్య, జేసు సలైజలు వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుమన్‌తో కలిసి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మాధ్యూ, ఏఓ నరసింహారావు, యోగా గురువు రజిని పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ భూమేష్

గోనె సంచుల కొరత ఉండొద్దు..

బోనకల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచుల కొరత లేకుండా చూడాలని రైతుసంఘం జిల్లా నాయకుడు పారుపల్లి నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జయరాజు, రోషన్‌కుమార్, ఆనందరావు, పవన్ పాల్గొన్నారు.

జడ్జిని సన్మానించిన న్యాయవాదులు

మధిర: నూతన సంవత్సరంలో మధిర కోర్టులో విధులు నిర్వహించేందుకు తొలిసారిగా వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసీంను కోర్టులో శుక్రవారం మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరావు, దిరిశాల జగన్మోహన్ రావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, గోపాల్, రమేష్, రామరాజు, శ్రీనివాసరావు, జ్ఞానేష్, భద్రయ్య పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం..

తల్లాడ: బదిలీపై ఖమ్మం వెళ్తున్న తల్లాడ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులును శుక్రరరాం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సన్మానించారు. ఎస్సై కొండల్ రావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాలువాలు, పూలమాలతో సత్కరించి, షీల్డ్ బహుకరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, బాలాజీ, కృష్ణ, శశికుమార్, రంజిత్, లక్ష్మణ్, మురళి పాల్గొన్నారు.

కొనసాగుతున్న లారీ డ్రైవర్ల సమ్మె



సమ్మెలో పాల్గొన్న లారీ డ్రైవర్లు

మధిర: లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని మధిర లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లారీ డ్రైవర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రామాల జయరాజ్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామంలో బయ్యన సుజాతకు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న సుజాతకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.60 వేల చెక్కును అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బస్వయ్య, కొండలరావు, పాండురంగాచారి, మరహరి, శ్రీను, బాబు, శుభాస్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

ముదిగొండ: ముదిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న 13మందికి సీఐ వడ్డేబోయిన మురళి శుక్రవారం వాటిని అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల ఆధారంగా వాటిని స్వాధీనం చేసుకోగా, రూ.2లక్షల విలువైన ఫోన్లను అందజేశామని సీఐ తెలిపారు. సెల్‌ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు, శ్రీను లను ఆయన అభినందించారు. ఎస్సై-2 అనంతరాములు, ఏఎస్సై సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా కమ్యూనిస్టు పార్టీలు

కొణిజర్ల/చింతకాని: ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటాల ద్వారా నిరుపేదలకు అండగా ఉండేది కమ్యూనిస్టు పార్టీలే అని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. సీపీఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొణిజర్లలో సీపీఐ సీనియర్ నాయకులు బోడపోతుల లక్ష్మయ్య, కొప్పురావూరి వెంకటేశ్వరరావు లను ఘనంగా సత్కరించారు. అదే విధంగా యాభైఏళ్లుగా సీపీఐ సభ్యత్వం తీసుకొని సేవలందించిన చింతాకినలోని నాగిలిగొండకు చెందిన సీపీఐ నాయకుడు ఏపూరి సీతయ్య దంపతులను సన్మానించారు. చాట్ల ఏసు ప్రథమ వర్ధంతి సభకు హాజరైయ్యారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, బాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు



పూజలో పాల్గొన్న భక్తులు

సత్తుపల్లిటౌన్: మండలంలోని రేజర్ల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ ప్రవచన కర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యు స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ధనుర్మాస పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సమాజంలో కలిసి జీవిచడం.. ప్రకృతి రూపమైన పరమాత్మను ప్రేమించాలని గోదాదేవి చెప్పిందని ఆయన వివరించారు. పూజా కార్యక్రమంలో ఒగ్గు పుష్పావతి, నాగేంద్రమ్మ, శైలజ, రాణి, ప్రేమలత, రమాదేవి, సత్యావతి, సంజీవరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



కల్లూరులో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తల్లాడ: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్లూరు: రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు శుక్రవారం కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు, నిరుపేద విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ముందుగా కల్లూరులోని కృష్ణా మ్యాంగో మార్కెట్ నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా అంబేద్కర్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకులు, కారుణ్యమూర్తి క్లాత్ షోరూం యజమాని ఉబ్బన రాంబాబు 50మంది వృద్ధులకు, వితంతువులకు చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజదేవి, నాయకులు ప్రభాకర్‌రావు, సత్యంబాబు, శ్రీను, శివకుమార్ నాయక్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- **తల్లాడ:** తల్లాడ గ్రామంలో రాయల రాము, నూతనకల్‌లో అడపా అనీల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన దయానంద్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో సేకరించిన రక్తాన్ని ఖమ్మం ఆస్పత్రికి అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదాకర్, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
- **వేంసూరు:** కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయనంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు అందించారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, రామాచారి నాయకులు పాల్గొన్నారు.

సంఘాల క్యాలెండర్లు ఆవిష్కరణ


యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



మధిర: యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మధిర: తెలంగాణ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను తహసీల్ వద్ద శుక్రవారం మధిర తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంఈఓ ప్రభాకర్, సబ్ ట్రెజరీ అధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ వినోదరావు, మండల అధ్యక్ష , కార్యదర్శులు నాగరాజు, వీరయ్య, అసోసియేట్ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, కోశాధికారి చెన్నయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ..



వైరాలో పీఆర్‌టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, సంఘ నాయకులు

వైరా: వైరా మండల పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, స్టిక్కర్లను ఎంపీడీఓ సరస్వతి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వైరా మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు వెలిశెట్టి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ, నాగబత్తిని స్వప్న, గృహలక్ష్మి, స్వర్ణలత, సావిత్రి, మాధురీలత, జాన్, దయాకర్, రామచంద్రయ్య, రమేష్, చంద్రశేఖరరెడ్డి, ఐజాక్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయురాలు సావిత్రిబాయి పూలే

స్వాతంత్ర్యం రాక పూర్వమే దేశంలోని మహిళలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన మహా మేధావి అక్షర సరస్వతి సావిత్రిబాయి పూలే అని వివిధ సంఘాల, పార్టీల నాయకులు తెలిపారు. శుక్రవారం పలు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, కార్యాలయాల్లో పూలే జయంతిని నిర్వహించి ఆమె చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. జనవరి 3వ తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పలు పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: క్రాంతి జూనియర్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



చింతకాని: నాగులవంచ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్‌బాబు



కొణిజర్ల: తనికెళ్లలో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు



తల్లాడ: జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



ఎర్రుపాలెం: భీమవరంలో పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముదిగొండ: చిరుమర్రిలో నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు



వేంసూరు: మర్లపాడు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



ఏన్కూరు: బురదరాఘవాపురం జెడ్పీ పాఠశాలలో..



సత్తుపల్లిటౌన్: కిష్టారం హైస్కూల్‌లో..



బోనకల్: జానికీపురంలో..



కల్లూరు ప్రాథమిక పాఠశాలలో..